# గుండు

## పాలకూర సీతాలత

తిమ్మరాజుకి 'గుండు' అంటే ఇష్టం.. ఇష్టం అనేకంటే 'చాలాఇష్టం' అని అనడం సబబుగా వుంటుంది. అతనుకీ ఇష్టం పెంచుకున్నది నిన్ననో మొన్ననో కాదు. చాలా ఏళ్ల క్రితంనుంచే ఆ ఇష్టంవుంది. చాలా ఏళ్లు అంటే అతనికి అయిదేళ్ల వయసు వచ్చినప్పట్నుంచీ ఈ ఇష్టం వుంది. తిమ్మరాజు పుట్టినప్పుడు వాళ్ల అమ్మకు కాస్త కష్టం అయింది. దాంతో వాళ్ళనాన్న తిమ్మరాజుకి పుట్టువెంట్రుకలు తిరుపతిలో తీయిస్తానని మొక్కుకున్నాడు. వాళ్ల నాన్న ఎంత ప్రయత్నం చేసినా తిమ్మరాజుకి అయిదు సంవత్సరాల వయసు వచ్చేదాకా తిరుపతి వెళ్లలేకపోయాడు. అందువల్ల అయిదేళ్ల వరకూ తిమ్మరాజు జడవేసుకోవల్సి వచ్చింది. అలా జడవేసేటప్పుడు వాళ్లమ్మ దగ్గర నానా పేచీ పెట్టేవాడు. తలంటి పోసేటప్పుడయితే వాళ్లమ్మ దుంప తెంపేవాడు. అంత జుట్టు భరించడం చిరాగ్గా వుండేది. తిరుపతి వెళ్లి గుండుగీయించేకా గొప్పరిలీఫ్ కల్గింది. తలదువ్వు కోవల్సిన పనిలేదు. ప్రతిరోజూ హాయిగా నెత్తిమీద స్నానం చెయ్యవచ్చు.. అందుకే పెద్ద అయ్యాకా కూడా ప్రతి ఏడూ వేసవి కాలంలో ఏదో వంకపెట్టి గుండు కొట్టించుకునే వాడు. చిరాకు అన్నది అసలు వుండదు. పైగా చెంబుతో వన్నీళ్లు గుండుమీద పోసుకుంటే మెల్లిగా గుండుమీద నీళ్ల జారి అతనికి చక్కిలిగింతలు కలుగుతాయి. ఈ కారణాంవల్ల అతనికి గుండు అంటే ఇష్టం.

అందుకే అన్నవరం వెళ్లినా, సింహాచలం వెళ్లినా కూడా గుండు కొట్టించుకునేవాడు. 'ఇదేమిటని' తల్లి అడిగితే 'భక్తి' అనేవాడు. తాతగారి పేరింటి గాడు అయినా తిమ్మరాజును చూసి వాళ్ల బామ్మ సంతోషపడి పోయేది. "అమ్మో... వచ్చి ఏలోకానా వున్నాడో కానీ ఆ మహారాజు పోలికలన్నీ పిల్లకి వచ్చాయి. అప్పుడునుంచి... ఆ మహారాజు పేరు పెట్టుకున్నాకా ఆ పోలికలు రాకపోతాయా... అయినా అంతే... పరమభక్తుడు. దారి వెంట క్రింద రాయికనపడితే చాలు... భగవంతుడని మొక్కేవారు..." అంటూ సంబరపడిపోయేది వాళ్ల బామ్మ.

బామ్మగారు అలా పొగుడుతుంటే మురిసిపోయేవాడు. ఆమె దగ్గరకు చేరి మారాం చేసి డబ్బులు తీసుకుపోతూ వుండేవాడు. ఆ డబ్బుల్తో తల్లిదండ్రులకు తెలియకుండా సినిమాలు చూసేవాడు.


అతను అలా తరుచు ఏదో వంకపెట్టి గుండు కొట్టించుకోవడం వాళ్లమ్మకు నచ్చలేదు. ఆమె చివాట్లు పెట్టేది. అందుకు బాధపడేవాడు 'గుండు నాజన్మహక్కు' అనిగట్టిగా అరిచాడు. ఆ అరుపువిని వాళ్లనాన్న వచ్చి తల్లిపక్షాన చేరి చివాట్లు పెట్టేడు. అందుకు మరింత గింజుకు పోయేవాడు. 'ప్రపంచ గుండు ప్రేయులారా... ఏకంకండు..." అని మనసులో అనుకున్నాడు. పైకి అంటే మళ్లీ తండ్రి ఏం అంటాడో అని భయపడ్డాడు.

అతనికి ఉద్యోగం వచ్చిన రోజున చాలా సంతోషపడ్డాడు. తన కాళ్ళమీద తను నిలబడి ఆర్థిక స్వాతంత్ర్యం పొందినందుకే కాక తన తల్లిదండ్రుల్ని లెక్కచెయ్యకుండా నెలకొకసారి 'గుండు' కొట్టించుకోగల స్వాతంత్ర్యం వచ్చినందుకే ఆ సంబరం. ఇప్పుడు తను ఒకళ్లకు భయపడక్కర్లేదు. 'డోంట్ కేర్ మాస్టర్...'' అన్నట్టు ప్రవర్తించవచ్చు. తన గుండు గురించి ఎవరైనా కామెంట్ చేస్తే.

"ఇటీజ్ మైవిల్... యుకెన్ గో..." అని చెప్పవచ్చు.

ఉద్యోగరీత్యా వేరే ఊరువెళ్లిపోయాడు. ఆరు నెలల కొకసారి ఇంటికి వచ్చేవాడు. అందుకే తల్లిదండ్రుల పోరులేకుండా రెండు నెలల కొకసారి గుండు చేయించుకుంటు న్నాడు. అతనికి పెళ్లి సంబంధాలు రాసాగాయి.

ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తల్లిదండ్రుల పోరుపోయింది కానీ తన భార్యకు గుండు అంటే ఇష్టం లేకపోతే




జీవితాంతం పోరు తప్పదు. కనుక 'గుండు' అంటే ఇష్టపడే అమ్మాయినే తను పెళ్లి చేసుకోవాలి అని మనసులో గట్టిగా నిర్ణయించుకున్నాడు. అతను ఒక అమ్మాయిని చూశాడు. ఆమె పేరు సరళ. చక్కగా కడిగిన ముత్యంలా వుంది. పసిమి ఛాయతో కుందనప బొమ్మలా మెరిసిపోతోంది. ఆమెను చూడగానే ఇష్టపడ్డాడు. కట్నం కూడా ఘనంగానే ముట్టచెప్పడానికి సిద్ధపడ్డారు వాళ్లవాళ్లు. అందుకే తిమ్మరాజు తండ్రికి కూడా సంబంధం నచ్చింది. సరిగ్గా అప్పుడే తిమ్మరాజుకు 'గుండు' గురించి గుర్తొచ్చింది.

అందుకే అన్నాడు "ఆ అమ్మాయితో ఒకసారి నేను మాట్లాడాలి."

అతని అదృష్టవశాత్తూ సరళ వాళ్లు అభ్యంతరం చెప్పలేదు.

సరళను, తిమ్మరాజును ఒంటరిగా వదిలి పెద్దలందరూ తప్పుకున్నారు.

తిమ్మరాజు వేసిన మొదటి ప్రశ్న.

"గుండు అంటేమీకు ఇష్టమేనా?"

సరళ అతని తలచూసింది. రెండు సెంటీమీటర్ల ఎత్తు జుట్టువుంది. బహుశా ఈ మధ్య తిరపతిగానీ వెళ్లి వచ్చాడేమో అనుకుంది.

గుండు అంటే తనకు ఎంత ఇష్టమో వివరించాడు తిమ్మరాజు.

సరళ అయిష్టంగా ముఖం పెట్టింది.

"గుండు అంటేనాకు పరమ అసహ్యం. ఏ రెండు సంవత్సరాలకో ఒకసారి తిరుపతి వెళ్లినప్పుడు మొగుడు గుండు కొట్టించుకుంటే జుట్టు పెరిగేదాకా ఒక రెండు నెలలు ఎలాగో సరిపెట్టుకోవచ్చు కానీ ఇలా 'నిత్యగుండు' మనిషిని నేను భరించలేను...." అంది సరళ.

తిమ్మరాజు ముఖం ముడుచుకున్నాడు.

"చిన్నప్పుడు ఎవరైనా గుండు కొట్టించుకుంటే ఆ కుర్రాడిని వెక్కిరిస్తూ వుండేవాళ్లం.... బోడిగుండు, చొప్పాయిగుండు" తిమ్మరాజుగారి దివిటీగుండు... అని...." అంది మళ్లాసరళ నవ్వుతూ.

ఆమె అలా నవ్వుతున్నప్పుడు తెల్లని పల్వరస అతనికి ఆనందం కల్గించలేదుసరికదా. ఒంటినిండా కారం పూసుకున్నట్లు అయింది.

ఆ తర్వాత ఆమెను ఇంకేమీ అడగలేదు.

బయటకు వచ్చి 'పిల్లనచ్చలే'దని చెప్పాడు. అందరూ ఆశ్చర్యపోయారు.

"ఏమిట్రా... ఏమైంది?" అన్నాడు తండ్రి కంగారుగా.

దిగులుగా నిట్టూర్చాడు తిమ్మరాజు.

"అభిప్రాయబేధాలు నాన్నా.... ఆమెను చేసుకుంటే నేను సుఖపడను." అన్నాడు తప్ప ఎంత బతిమాలినా వివరాలు చెప్పలేదు.

అంతే... ఆ రకంగా ఆ సంబంధం తప్పిపోయింది.

అందుకు తిమ్మరాజు బాధపడలేదు. తన అభిరుచులకు తగిన అమ్మాయి, తన గుండును ప్రేమించే అమ్మాయి దొరక్కపోదని నమ్మాడు.


రోజులు గడిచిపోతున్నాయి.

మరొక సంబంధం వచ్చింది. ఆ అమ్మాయి పేరు విమల.

సాధారణమైన అందచందాలుగలది. ఒక్కముక్కలో చెప్పాలంటే ఆమె సరళ ముందు దిగదుడుపే. పైగా కట్నం కూడా అంత హెచ్చుగా ఇయ్యలేమన్నాడు ఆమె తండ్రి.

తిమ్మరాజుకి ఎందుకో అన్పించింది.... ఈ అమ్మాయికి గుండు అంటే ఇష్టం వుండొచ్చని గతంలో లాగే అమ్మాయితో విడిగా మాట్లాడాలని అన్నాడు.

సరళ తండ్రి ఒప్పుకున్నంత వేగంగా ఈ విమల తండ్రి ఒప్పుకుంటాడా అన్న సందేహం తిమ్మరాజుకి లేకపోలేదు. కానీ అతని అదృష్టం బాగుంది. ఆయన ఒప్పుకున్నాడు. గింజుకున్నదల్లా తిమ్మరాజు తండ్రే. కొడుకు పైత్యానికి రవ్వంత కోపం వచ్చింది/ గానీ తమాయించుకున్నాడు. ఈ అమ్మాయితో కూడా వీడికి అభిప్రాయబేధం వస్తుందేమో అని సంశయించాడు. ఏ విషయంలో ఈ వ్యవహారం చెడుతోందో ఆయన ఊహించుకోలేక పోయాడు.




ఆ అమ్మాయిని తిమ్మరాజు అదే ప్రశ్నవేశాడు.

"మీకు గుండు అంటే ఇష్టమేనా?"

విమల కళ్లలో మెరుపు..!. ఆ మెరుపును తిమ్మరాజు గుర్తించలేదుగానీ గుర్తించి వుంటే సంతోష సాగరంలో మునిగిపోయేవాడు.

"నాకు చాలా ఇష్టం..." అంది విమల.

ఆ మాట విన్నాకా ఈ విమల ఆ సరళకంటే ఎన్నో రెట్లు అందంగా కన్పించింది తిమ్మరాజు కళ్ళకి.

ఇక తరిచితరిచి ఆ విషయం ఆమెతో చర్చించదలుచుకోలేదుఅతను. అన్నం ఉడికిందోలేదో చూడడానికి ఒక్కమెతుకు పట్టుకుని చూస్తే చాలదా అని అనుకున్నాడు.

"థాంక్యూ విమలగారు..." అన్నాడు ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతూ.

"ఏం? మీక్కూడా ఇష్టమా?..." అంది విమల.

"ఇష్టం ఏమిటి... పడిచస్తాను నేను. నా అభిప్రాయాలు గౌరవించే వాళ్లను నేను అంతకంటే ఎక్కువగా గౌరవిస్తాను." అన్నాడు.

బయటకు వచ్చిన తర్వాత పిల్ల నచ్చిందని చెప్పాడు. కట్నం కొంచెం తక్కువగా ముడుతుందని తిమ్మరాజు తండ్రి ముఖం ముడుచుకున్నాడు. ఈ పిల్లతో తన పెళ్లి జరపకపోతే ఆత్మహత్య చేసుకుని చచ్చిపోతానని బెదిరించాడు తండ్రి చెవిలో. ఆయనకు లొంగిపోకతప్పలేదు.

సంబంధం కుదిరిపోయింది.

"ఈ అమ్మాయితో నీకు ఏ రకమైన అభిప్రాయబేధాలూ లేనట్లేగా..." అన్నాడు తండ్రి. గర్వంగా తల ఎగరేశాడు తిమ్మరాజు.

"ఈ అమ్మాయితోనా వైవాహిక జీవితం సుఖంగా, శుభంగా, శాంతి ప్రదంగా ఎటువంటి గొడవలూ లేకుండా, అన్యోన్యంగా గడిచిపోతుంది..." అన్నాడు.

పురోహితుల వేదమంత్రాల మధ్య, పచ్చని, పందిరిలో, ట్యూబ్‌లైట్ల కాంతిలో, అందంగా అలంకరించబడ్డ వేదికమీద విమల మెడలో తాళికట్టాడు తిమ్మరాజు.

'నేను కోరుకున్న అమ్మాయి నాకు దొరికింది...'' అని తృప్తిగా తలపంకించాడు తిమ్మారాజు.

శోభనంగదిలో రెండు పెంటీమీటర్ల ఎత్తువున్న తలవెంట్రుకల్ని అరచేతుల్తో రాసుకుంటూ కూర్చున్నాడు.ముఖమల్ గుడ్డలా అనుభూతి కల్గింది.

'ఎంతహాయి ఈ గుండు... ఎంత మధురమీ గుండు...' అని సన్నగా పాడుకున్నాడు తిమ్మరాజు.

* * *




విమల కాపురానికి వచ్చింది. వైవాహిక జీవితంలోని మాధుర్యాన్ని గ్రోలుతూ ఆ నవ దంపతులు చక్కగా కాపురం చేసుకుంటున్నారు.

తిమ్మరాజు గుండు చేయించుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈసారి ఒకనెల ఆలస్యం అయిపోయింది ఈ పెద్ద సందడిలో.

ఒక ఆదివారంనాడు క్షవరం చేయించుకు వస్తానని చెప్పి వెళ్లి గుండు గీయించుకొని చక్కావచ్చాడు.

అతనివైపు ఆశ్చర్యంగా చూసింది విమల.

"ఏమిటండీ ఇది... మీ తరపు బంధువు ఎవరైనా పోయారా?" ఉంది అమాయకంగా.

చివుక్కుమంది తిమ్మరాజు మనసు.

తన ఇష్టం గురించి చెప్పాడు. విమల ముఖం చిన్నబోవడం అతను గమనించాడు.

"నీక్కూడా 'గుండు' అంటే ఇష్టమే కదా'' అన్నాడు.

"ఛీ... నాకు ఇష్టం లేదు'' అంది విమల.

పక్కనే పిడుగు పడినట్లు అదిరిపోయాడు తిమ్మరాజు.

"అదేమిటి... ఆరోజు నిన్ను చూసుకుందుకు వచ్చినపుడు గుండు అంటే చాలా ఇష్టం అని అన్నావు కదా... అందుకే నిన్ను పెళ్లి చేసుకున్నాను..'' అన్నాడు.

విమల ముఖంలో రంగులు మారాయి.

"ఛీ... నేను ఇష్టం అన్నది ఈ గుండు గురించి కాదు... రచయిత శ్రీ గుండు గురించి. ఆయనంటే నేను పడిచస్తాను. ఆయన రాసిన నవల చదువుతుంటే నాకు నిద్రాహారాలు అక్కర్లేదు. మీరు ఆ రోజు అడిగింది ఆయన గురించి అని అనుకున్నాను... మాటిమాటికీ గుండు చేయించుకునే మగాడంటే నాకు పరమ అసహ్యం...'' అంటూ చేతుల్లో ఉన్న పుస్తకం బలంగా క్రిందకు విసిరిగొట్టి ముక్కు ఎగబీల్చుకుంటూ లోపలికి వెళ్లి మంచం ఎక్కేసింది విమల.

తిమ్మరాజు గొంతు తడారిపోయింది.

విమల కోపంగా విసిరేసిన పుస్తకం పైకితీశాడు. టేబుల్ మీద పెడుతూ పుస్తకం అట్టమీద చూశాడు.

అదొక నవల... పేరు — భార్యతో గొడవపడుకు... రచయిత... శ్రీ గుండు.

శ్రీ గుండు గురించి తిమ్మరాజుకు తెలుసు. ఆంధ్రదేశాన్ని తన కొత్త సబ్జక్టు నవలలద్వారా ఉర్రూతలూగిస్తున్న రచయిత శ్రీ గుండుబోగుల గుండన్న. ఆయన కలం పేరు అది.

ఆ లావుపాటి పుస్తకంతో తన గుండుమీద కొట్టుకుని సోఫాలో జార్లపడి కూర్చుండిపోయాడు తిమ్మరాజు.

* * *

తిమ్మరాజుకి విరక్తి పుట్టింది. అతను కట్టుకున్న ఆశాసౌధాలు కూలిపోయాయి. అనుకున్నవన్నీ జర గవ

నీ... జరిగేవన్నీ అనుకోమనీ... అనుకోవడం మానేసేవంతలో జరగాల్సినవన్నీ జరగకుండాపోవనీ...

తను ఇప్పుడు ఆమెకోసం గుండు మీద తనకు ఉన్న ఇష్టాన్ని చంపుకోవాలా... లేక ఆమె తనకోసం తన గుండు మీద ఇష్టాన్ని పెంచుకుంటుందా... ఈ రెండు రోజులుగా ఆమె తనతో అంటీ ముట్టనట్లు ప్రవర్తిస్తోంది... ఈ అశాంతి దూరం కావాలంటే ఆమెను తను లొంగదీసుకోవాలా... లేక తనే ఆమెకు లొంగిపోవాలా...

తలంతా నొప్పిగా ఉంది...

తన గుండు మీద ఎవరో గుండు సూదుల్లో గుచ్చుతున్నట్లు ఉంది.

ఏమిటో... పాడు... అంతా కన్ఫ్యూజింగ్‌గా ఉంది...

ఆ భార్యాభర్తల మధ్య ఈ మధ్య ఒక వింత నిశ్శబ్దం రాజ్యం చేస్తోంది. పూడ్చలేని అగాధంలాంటి ఒక కమ్యూనికేషన్ గాప్ ఏర్పడిపోయింది. ఒకే బోనులో మసులుతున్న పులి, మేకల్లాగా తయారయ్యారు. విమల విడిచే నిట్టూర్పులలో వేడి రోహిణీకార్తె ఎండలా ఉంటోంది. తిమ్మరాజులోని నిరాశపుటలలు చంద్రుడ్ని చూసిన సంద్రపు కెరటాల్లా ఉంటున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో వాళ్లమధ్యకు వచ్చాడు దేవదాసు. అతను తిమ్మరాజు క్లాస్‌మేటు. కొత్తగా బదలీఅయి ఆ ఊరు వచ్చి అనుకోకుండా తిమ్మరాజు ప్రక్కనే ఉన్న ఇంట్లో చేరాడు.

ఆ రోజు దేవదాసు వచ్చాడు తిమ్మరాజు ఇంటికి.

కొత్త వ్యక్తి ముందు ముఖం ముడుచుకుని కూర్చోకూడదు గనుక భార్యాభర్తలు ఇద్దరూ కలివిడిగా ప్రవర్తించసాగారు.


"నాకు చాలా ఆనందంగా ఉందిరా తిమ్మయ్యా... ఈ రకంగా మళ్లీ కలుసుకున్నాం." అన్నాడు దేవదాసు.

చిన్నబుచ్చుకుంది విమల భర్తను అతను ఆ రకంగా సంభోదించినందుకు. అతనికి ఎంత చనువున్నా 'తిమ్మయ్యా' అనడం ఏం బాగుంది... ఇంకా నయం...

"ఆయన జుట్టు చాలా అందంగా ఉంది కదూ... వంకీలు తిరిగి, వత్తుగా..." అంది విమల.

అలా అన్న తర్వాత నాలుక కొరుక్కుంది పశ్చాత్తాపంగా.

నిజమే... పరాయి మగాడి అందం గురించి భార్య పొగుడుతుంటే ఏ భర్తకైనా ఒంటికి కారం పూసుకున్నట్లు ఉండటం సహజం.




'కోతిగాడా' అనలేదు.. భర్త పేరును సగంలో నరికేసి 'రాజా' అని పిలవచ్చుగదా... మిత్రులిద్దరూ మాట్లాడుకుంటూ ఉంటే వాళ్లకు టిఫెన్ చేసి పెట్టింది విమల.

"రేపు పదకొండో తారీఖున నా పెళ్లి. తప్పకుండా రావాలి..." అన్నాడు దేవదాసు.

'తప్పకుండా వస్తానని ' వాగ్దానం చేశాడు తిమ్మరాజు. వెళ్లిపోయాడు దేవదాసు. తిమ్మరాజు తన స్నేహితుడి గురించి ఏదో మాట్లాడుతుండగా—

కాదు




తిమ్మరాజు కూడా చివుక్కున తలెత్తి చూశాడు భార్యవైపు. ఆమె తలవంచుకుని వేగంగా లోపలకు వెళ్ళిపోయింది గానీ లేకపోతే భర్త కళ్లలో వర్షించిన కోపాన్ని, అసూయనీ స్పష్టంగా చూడలిగివుండేది.

ఆ రాత్రి పెద్దగా తగవు పెట్టుకున్నాడు భార్యతో.

విమల కూడా కొంచెం తెగింపుగా అంది.

"బాగానేవుంది మీ ధోరణి. ఏదైనా వస్తువు బాగుంటే దాన్ని బాగుందని అనడంలో తప్పేముంది? మల్లెపువ్వు అందంగా ఉందని మీరూ అంటారు... నేనూ అంటాను. మల్లెపువ్వు కంటే ఉల్లిపువ్వు బాగుంటుందని ఎవ్వరూ వాదించరు. ఒకవేళ వాదిస్తే..."

"ఊ" వాదిస్తే?... అంటూ రెట్టించాడు తిమ్మరాజు.

"వాళ్ల మూర్ఖులన్న మాట..." అంది విమల.

గింజుకున్నాడు తిమ్మరాజు. పళ్లు కొరుక్కున్నాడు పటపటా. లక్ష వోల్టుల విద్యుత్తు మెదడులో ప్రవేశించినట్లు ఫీలయ్యాడు. దవడ కండరం బిగుసుకుపోయింది.

భర్తలో జరుగుతున్న మార్పుల్ని గమనించింది ఆమె. అతడిని అలా వదిలేస్తే పిచ్చివాడై పోవడం ఖాయం అనుకుంది. అందుకే అతన్ని సమీపించి అతడి చెంపమీద గట్టిగా ముద్దు పెట్టుకుంది. అదిరిపోయాడు అతడు.

"మీరు జుట్టు పెంచుకోరు కానీ పెంచుకుంటే మీ క్రాఫింగ్ ఆ దేవదాసు దానికన్నా వంద... కాదు వెయ్యి... కాదు కాదు లక్ష... రెట్లు అందంగా ఉంటుందన్నది నిర్వివాదాంశం. ఆయన జుట్టు కాటన్ చీరలాంటిది. మీది పాలిస్టర్ చీరలాంటిది. ఆయన అందం అల్యూమినం బొచ్చలాంటి దయితే మీది తళతళా మెరిసిపోయే స్టీలు గిన్నె. ఆయన తక్కువ పేజీలతో వెలువడే సాదా సంచిక అయితేమీరు ఎక్కువ పేజీలతో వెలువడే ప్రత్యేక సంచిక. ఆయన క్రాఫింగు నలిగిపోయి మాసిపోయిన రూపాయి కాగితం లాంటిదైతే మీది కొత్తగా ఫెళఫెళలాడిపోతున్న వంద రూపాయల కాగితం లాంటిది. ఆయన జుట్టు డబ్బారేకుల టూరింగ్ టాకీసు లాంటిదైతే మీది డీలక్స్ ఎయిర్ కండిషన్డ్ థియేటర్ లాంటిది... కానీ ఏం లాభం... మీరు జుట్టు పెంచుకోరు కాబట్టి మీ అందం అంతా మరుగున పడిపోతోంది. ఆయన సౌందర్యం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. మీరు జుట్టు పెంచుకుని చూడండి... నేను అన్నమాటల్లో నిజం ఉందని మీరే ఒప్పుకుంటారు. కంటికి కన్పించని అందాన్ని ఊహించుకుని తృప్తిపడలేరు కదా ఎవరైనా.." అంది విమల.

ఆమె మాటలన్నీ శ్రద్ధగా విని చాలాసేపు ఆలోచిస్తూ ఉండిపోయాడు తిమ్మరాజు. ఆ తర్వాత దీర్ఘంగా ఊపిరి పీల్చి వదిలాడు.

"విమలా... నీకు గర్వం కలిగేలా నేను జుట్టు పెంచుకుంటాను. ఇకముందు 'గుండు' కొట్టించుకోను. మనస్ఫూర్తిగా చెప్తున్నాను. నా మాటలు నిజం అని నువ్వునమ్ము..." అన్నాడు.

"చూస్తాను కదా..." అంది విమల తేలిగ్గా.

"అంత తేలిగ్గా మాట్లాడకు. ఈ మాటలు పెదవి చివర్నుంచి వచ్చినవి కావు. మనసుపొరలలోంచి వచ్చినవి. నిన్ను బతిమాలడ్డం ఎందుకులే నమ్మమని. నీ అంత నువ్వే నమ్ముతావు..." అన్నాడు.

ముసిముసిగా నవ్వుకుంది విమల. భర్త తప్పకుండా మాట నిలబెట్టుకుంటాడని ఆమెను తెలుసు.

ఆ ఇంట్లో మామూలు వాతావరణం నెలకొంది. తిమ్మరాజు దంపతులు అన్యోన్యంగా కాపురం చేసుకుంటు


# అద్భుత ఎండ గడియారం

దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిచెందిన గిరిక్షేత్రాలలో అన్నవరం ఒకటి. ఈ క్షేత్రం తూర్పుగోదావరి జిల్లాలో అన్నవరం రైల్వేస్టేషన్‌కు 2 కి.మీ దూరంలో పడమటి వైపుగా పంపానది తీరాన రత్నగిరిపై వుంది. ఇక్కడ విష్ణువు అనంతలక్ష్మి సత్యవతీదేవి సమేతుడై శ్రీ వీరవెంకటసత్యనారాయణస్వామి నామధేయంతో ఆవిర్భవించాడు.

శ్రీ స్వామి ఆశ్రమం ఎదుట వున్న మండపానికి ఎడమవైపు ఉత్తరదిశగా ఓ యంత్ర నిర్మాణం వుంది. ఇది యాత్రికులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తుతుందనుటలో ఎట్టి అతిశయోక్తిలేదు. దీనినే 'సన్‌డయల్' అంటారు. అంటే 'ఎండగడియారం' అన్నమాట. దీన్నే 'ఫలభాయంత్రం' అని కూడా అంటారు. ఈ యంత్రాన్ని 1943, జూలై నెలలో నిర్మించారు. 1958 సం.లో రాజమండ్రి వాస్తవ్యులైన బ్రహ్మశ్రీ పిడపర్తి కృష్ణమూర్తి దీనిని తిరిగి పాలరాతిలో పునఃనిర్మించారు.

ఇది ఢిల్లీలోని 'జంతర్‌మంతర్'ను పోలివుంటుంది. పగటివేళ సూర్యుని నీడ ఆధారంగా కాల నిర్ణయం చేయవచ్చు. నీడ 'ఏ అంకెమీద పడుతుందో, అపుడు మన గడియారంలోముళ్ళు కూడా అదే అంశంపై వుంటాయి. అయితే అక్కడ తెలుపబడిన ఆయా తేదీలందు, అక్కడ చూపబడిన నిమిషాలను కలపవలసినచో కలపుట, తీసివేయదలచినచో తీసివేయుట చెయ్యాలి. అప్పుడు మధ్యమకాలం వస్తుంది. అదే సరైన టైమ్. నిజంగా ఇది ఒక అద్భుత వాస్తు శిల్పకళాతునక అని చెప్పవచ్చు. ఇక్కడ గమనించవలసిన ఓ ముఖ్యవిషయం ఏమిటంటే, ఆ యంత్రంపై చూపబడ్డ నిమిషాలు, తేదీలు 1958–1959 సంవత్సరం వరకు మాత్రమే ఉపకరిస్తాయి. కొంతకాలానికి అతిస్వల్పంగా అవాంతరం కలుగవచ్చునని తెలియజేయబడింది.

అయినా, ఇప్పటికి ఆ ఫలభాయంత్రం కేవలం ఎండ ఆధారంగా కరక్ట్ టైమ్‌ని చూపించటం అద్భుతం. నేటి మన యంత్రం నిర్మితమైన గడియారాలు సైతం సరైన టైమున్ని చూపించని తరుణంలో ఓ రాతి కట్టడం వాతావరణ ఆధారంగా కాలాన్ని తెలియజేయడం ఆశ్చర్యంగాక మరేమిటి!



ఈ 'సన్‌డయల్' దగ్గరి నుండి ఒక్కసారి అలా దృష్టి సారిస్తే పంపానది చిన్న చిన్న కొండలలో, పచ్చని చెట్లతో నీటితో ఎంతో అందంగా, వుంటుంది.

–చేగిరెడ్డి సత్యనారాయణరెడ్డి
(గుంటూరు)

---

న్నారు. ఎంత నిశ్శబ్దం, అగాధంలాంటి కమ్యూనికేషన్ గాప్, రోహిణీకార్తె ఎండలాంటి నిట్టూర్పులు, నిరాశపు టలలు లేవు.

దేవదాసు పెళ్లికి వెళ్లాలని నిర్ణయించుకున్న తిమ్మరాజు అడ్రసుకోసం శుభలేఖ చూశాడు. పెళ్లి కూతురు పేరు, ఆమె తండ్రి పేరు చదివి ఆ పెళ్లికి వెళ్లరాదని నిర్ణయించుకున్నాడు. అందుకు కారణం దేవదాసు పెళ్లిచేసుకుంటున్నది పరళ కావడం... ఆ పరళే... గుండు కారణంగా తనను అంగీకరించని పరళే.

పెళ్లి చేసుకుని వచ్చిన దేవదాసుతో ఏదో వంకపెట్టి పెళ్లికి రాలేకపోయానని చెప్పి 'సారీ' చెప్పాడు తిమ్మరాజు. కాపురానికి వచ్చిన పరళ బాగానే గుర్తుపట్టింది తిమ్మరాజుని. అతని నెత్తిమీద పెళ్లిచూపుల రోజున ఎంత జుట్టు ఉందో అంతే ఉండటం చూసి నవ్వుకుంది. విమల మీద జాలిపడింది. పరళ గురించి తిమ్మరాజు భార్యతో చెప్పలేదు.

తిమ్మరాజు గురించి పరళ భర్తతో చెప్పలేదు.

నాలుగు నెలలు గడిచాయి. తిమ్మరాజును రోజూ చూస్తూనే ఉండే పరళ అతనుమళ్లీ ఎందుకు 'గుండు' చేయించుకోలేదో అర్థం చేసుకోలేకపోయింది. తిమ్మరాజు నెత్తిమీద జుట్టు ఎరువు వేస్తే పెరిగిన దుబ్బులా ఉంది.

తిమ్మరాజు జుట్టు పాలిస్టర్ చీరలా, స్టీలు గిన్నెలా, ప్రత్యేక సంచికలా, కొత్త వంద నోటులా, డీలక్సు థియేటర్‌లా ఉందని విమల మురిసిపోయింది.

తిమ్మరాజు కూడా భార్య ఆనందం చూసి పొంగిపోయేడు.

అతను జుట్టు పెంచుకోవడం చూసి ఆశ్చర్యపోయింది పరళ. మీరు కూడా ఆశ్చర్యపోతున్నారా?

ఆ తిమ్మరాజు దంపతుల మధ్య జరిగిన సంభాషణ తెలియని పరళ ఆశ్చర్యపోవడంలో అర్థంవుంది గానీ... మీ రెండుకండీ బాబూ ఆశ్చర్యపోవడం?!

*